క్లుప్తంగా

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి



పెర్కిట్(ఆర్మూర్): రోడ్డు ప్రమాదాలను నివారించడానికి విద్యార్థులందరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని ఆర్మూర్ ఎంవీఐ వివేకనందరెడ్డి సూచించారు. పెర్కిట్‌లోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు గురువారం రోడ్డు భద్రత గురించి తెలుసుకోవడానికి ఆర్మూర్ ఆర్టీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ మేజర్ అయిన తర్వాత లైసెన్సు తీసుకొని మాత్రమే వాహనాలను నడపాలన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ మహమ్మద్ మీన్హాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజు నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పట్టణంలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను గురువారం ఆయన సందర్శించారు. రాజు మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. సరుకులను తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ పూర్ణచందర్, వార్డెన్ సురేష్, సానిటరి ఎస్సై గజానంద్ ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



బోధన్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం పట్టణంలో వారు సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గౌతంకుమార్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలి



రెంజల్(బోధన్): దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్ అన్నారు. రెంజల్ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, పలు సూచనలు, సలహాలను అందించారు. అధికారులు శ్రావణ్‌కుమార్, రవీందర్ తదితరులు ఉన్నారు.

గ్రంథాలయాల్లో సౌకర్యాలు కల్పిస్తాం



బోధన్‌టౌన్(బోధన్): జిల్లాలోని గ్రంథాలయాల్లో సౌకర్యాలతోపాటు విద్యార్థులకు, నిరుద్యోగులకు పోటీ పరీక్షల పుస్తకాలను సమకూర్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయాలసంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని గ్రంథాలయంలో కావాల్సిన ఫర్నిచర్‌తోపాటు పలు పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రంథాలయంలో ఫర్నిచర్, పుస్తకాలను 50 రోజుల్లోనే ఏర్పాటు చేసిన చైర్మన్‌ను, కౌన్సిలర్ శరత్‌రెడ్డిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తలారి నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

వృథాగా మినీ స్టేడియం

- ఎడపల్లిలో 2019లో క్రీడాప్రాంగణానికి శంకుస్థాపన
- ఇప్పటికీ అందుబాటులోకి రాని వైనం



వైరింగ్ ఏర్పాటు చేయని విద్యుత్ బోర్డులు



ఎడపల్లిలోని మినీ స్టేడియం

ఎడపల్లి(బోధన్): మండల కేంద్రంలో క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన మినీ స్టేడియం వృథాగా మారింది. స్టేడియంలో మేజర్ పనులు పూర్తికాగా.. చిన్న చిన్న పనులు మిగిలిపోయాయి. వాటిని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాల్సిఉండగా అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా స్టేడియం నిరుపయోగంగా మారుతోంది.

రూర్బన్ పథకం నిధులతో..

ఎడపల్లి మండల కేంద్రంలో 2020లో మినీ స్టేడియం కోసం అప్పటి ఎమ్మెల్యే షకీల్, శంకుస్థాపన చేశారు. రూర్బన్ స్కీం–3 ఫేస్‌లో కేంద్ర ప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం వాటాలతో మినీ స్టేడియం కోసం రూ.కోటి నిధులను కేటాయించారు. రెండేళ్లపాటు పనులు కొనసాగగా 2022లో దాదాపు పూర్తయ్యాయి. స్టేడియంలో



స్టేడియం ఆవరణలో పగిలిన టైల్స్

క్రీడాకారుల కోసం హాల్‌ను నిర్మించారు. అందులో మూత్రశాలలు నిర్మించారు. కానీ కరెంట్ పనులు, నీటి వసతి ఏర్పాటు చేయలేదు. రెండేళ్లుగా వృథాగా ఉండటంతో స్టేడియంలోని టైల్స్ ధ్వంసం అయ్యాయి. అలాగే కిటికీలకు ఏర్పాటు చేసిన గ్లాసులు ధ్వంసం అయ్యాయి. స్టేడియం ప్రాంగణం రాత్రివేళల్లో మందుబాబులకు అడ్డాగా మారింది. స్టేడియంలో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. స్టేడియం అందుబాటులోకి రాకపోవడంతో ఇటీవల సీఎం కప్ క్రీడలు ఏఆర్పీ క్యాంప్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ మినీ స్టేడియంలో రన్నింగ్, వాకింగ్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడలకు కోర్టులను ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని క్రీడాకారులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పనులను పూర్తిస్థాయిలో చేయించి, స్టేడియాన్ని అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మరిన్ని నిధులు ఇవ్వాలి..

గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులను ప్రోత్సాహించడానికి మినీ స్టేడియం ఎంతగానో ఉపయోగపడుతుంది. మరిన్ని నిధులు మంజూరు చేసి స్టేడియంలో పనులన్నీ పూర్తి చేయించాలి. క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలి.

– పురం శేఖర్, ఎడపల్లి

ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తా..

మినీ స్టేడియానికి నిధులు కేటాయించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తా. ఉడ్ ట్రాక్‌తోపాటు వివిధ క్రీడాకోర్టులు, జిమ్ ఏర్పాటుపై ఎమ్మెల్యేను కోరతాను. మరిన్ని నిధులు కేటాయించేలా కృషి చేస్తాను.

– రజితా యాదవ్, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్, ఎడపల్లి

జీపీకి తాళాలు ఇచ్చారు..

మినీ స్టేడియం నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ పంచాయతీకి తాళాలు ఇచ్చారు. కానీ మిగితా పనులు పూర్తిచేసేందుకు గ్రామపంచాయతీ వద్ద నిధులు లేవు. దీంతో అధికారుల దృష్టికి తీసుకువెళితే ఐకేపీకి అప్పగించారు.

– నాగరాజుగౌడ్, సెక్రెటరీ, ఎడపల్లి

పిచ్చి మొక్కలను తొలగించారు



ఆనకట్టపై ఒకవైపు ఉన్న పిచ్చి మొక్కలు (ఫైల్)



రెండువైపులా పిచ్చిమొక్కలను తొలగించిన దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఆనకట్టపై ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను అధికారులు ప్రాజెక్ట్ వైపు తొలగించకుండ కేవలం ప్రాజెక్ట్ అవతలి వైపు మాత్రమే తొలగించారు. దీంతో సాక్షి దినపత్రికలో గత నెల 22న 'ఓవైపే తొలగిస్తున్నారు' అనే శీర్షికన వార్తా కథనం ప్రచురించింది. స్పందించిన అధికారులు ఎలాంటి వర్క్‌ఆర్డర్ లేకున్నా, రెండు వైపులా పిచ్చి మొక్కలను తొలగించారు. ఆనకట్ట, డ్యాం నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. కానీ ఏ ప్రభుత్వం అటువైపు దృష్టి సారించడం లేదు. ప్రభుత్వం స్పందించి నిధులను మంజూరు చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

నీటి సమస్య లేకుండా చూస్తున్నాం

మోర్తాడ్: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడ కూడా నీటి కొరత లేకుండా చూస్తున్నామని రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. భీమ్‌గల్ మండలం హరిసింగ్ తండాలో కాంగ్రెస్ నాయకులు సొంత నిధులతో నిర్మించిన ట్యాంకును గురువారం ఆయన ప్రారంభించారు. పార్టీ నాయకులు సొంతంగానే నిధులు జమ చేసి సమస్యను పరిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, నాయకులు కుంట రమేష్, గోపాల్ నాయక్, కోరాడి రాజు, అరికెల సాయిలు, బద్దం అవినాష్, భూక్యా తిరుపతి, రవి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

పైప్‌లైన్‌కు మరమ్మతులు



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని జీజీ నడ్కుడలో గురువారం మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు నిర్వహించారు. పైప్‌లైన్‌కు గత కొన్ని రోజులుగా రెండు చోట్ల లీకేజీ ఏర్పడి నీరు వృథాగాపోతుంది. జీపీకార్యదర్శి సుప్రియ స్పందించి, పంచాయతీ నిధులతో మరమ్మతులు చేయించారు.

రైతులకు రుణాలు మంజూరు



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ సొసైటీ పరిధిలోని రైతులకు రుణమాఫీ అనంతరం కొత్త రుణాలు మంజూరు అయినట్లు చైర్మన్ తంబూర్ శ్రీనివాస్ గురువారం తెలిపారు. రుణాలకు సంబంధించిన పాసు పుస్తకాలను చైర్మన్ రైతులకు అందజేశారు. వైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, డైరెక్టర్లు బార్ల సంతోష్, కళ్లెం సాయ రెడ్డి, గోవర్ధన్, కళ్లెం భోజా రెడ్డి, మల్లుబాయి, ప్రమోద్ కుమార్, ఆరే రాజేశ్వర్, గొల్ల గంగాధర్, వెల్మ నర్సా రెడ్డి, కట్ట నర్సయ్య, పచ్చుకలసుంబాయి, కార్యదర్శి తొర్తి మల్లేష్, సిబ్బంది గంగన్న, ముత్యం, దేవరాజు, గంగాధర్, రాజు, గంగారం, రైతులు పాల్గొన్నారు.

రూ.4వేల జీవన భృతి ఇవ్వాలి



వర్ని: బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు ఎలాంటి ఆంక్షలు, నిబంధనలు లేకుండా రూ.4వేల జీవన భృతి చెల్లించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం బీడీ కార్మికులతో కలిసి మోస్రా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ప్రభుత్వం వెంటనే హామీలను నెరవేర్చాలన్నారు. బీడీ కార్మికులు పద్మ, సుజాత, లక్ష్మీ, కళావతి, శంకరమ్మ, సావిత్రి, గంగమణి, సునంద పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం

- రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి
- పలు మండలాల్లో ముగిసిన సీఎం కప్ పోటీలు



రుద్రూర్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజు



మార్చ్‌పాస్ట్ నిర్వహిస్తున్న విద్యార్థులు

సాక్షినెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంతోపాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. సీఎం కప్ పోటీల్లో భాగంగా ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ఇటీవల మండలస్థాయి పోటీలు నిర్వహించగా, గురువారం పలు మండలాల్లో పోటీలు ముగిశాయి. ఈసందర్భంగా బాల్కొండలో నిర్వహించిన సీఎం కప్ ముగింపు పోటీలకు మానాల ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతం నుంచి క్రీడాకారులు ఒలింపిక్స్ స్థాయికి ఎదగాలని అన్నారు. అలాగే ఆలూర్, కోటగిరి, రెంజల్, వేల్పూర్‌లో మండల స్థాయి పోటీలు ముగియడంతో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు విజేతలకు బహుమతులు అందజేశారు. ఆర్మూర్‌లో నిర్వహించిన అర్బన్ లెవల్ పోటీల్లో విజేతలకు మున్సిపల్ కమిషనర్ రాజు బహుమతులు ప్రదానం చేశారు. రుద్రూర్‌లో సీఎంకప్ పోటీలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రారంభించారు. క్రీడల్లో గెలుపుఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆడాలని క్రీడాకారులకు సూచించారు. వర్నిలో విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. మోర్తాడ్ మండల తిమ్మాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో హెచ్ఎం, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు అభినందించారు.



బాల్కొండలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మానాల మోహన్‌రెడ్డి, నాయకులు



ఆలూర్‌లో...



వేల్పూర్ మండల కేంద్రంలో..



రెంజల్ మండల కేంద్రంలో..



ఆర్మూర్ పట్టణంలో..

ఆధ్యాత్మికం..

వైభవంగా అయ్యప్ప పడిపూజ

బోధన్: పట్టణంలోని విజయసాయి హైస్కూల్‌లో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి పడి పూజ వైభవంగా కొనసాగింది. ప్రిన్సిపల్ కృష్ణ మోహన్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి అధ్వర్యంలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన దీక్షా స్వాములు అయ్యప్ప నామ స్మరణతో భజనలు, కీర్తనలు ఆలపించారు.18 పడిస్వాములు



నారాయణ, సాయిలు, రాజేష్‌ను సన్మానించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.

సంక్షిప్తం

చిన్నారులకు ఆట వస్తువుల అందజేత



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని వడ్డెరకాలనీలో గల అంగన్‌వాడి కేంద్రంలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఆటవస్తువులు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, కార్యదర్శి శ్రీకాంత్, సభ్యులు తిరుపతి, విజయానంద్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొనాన్నారు

14న దత్తజయంతి ఉత్సవాలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని గోల్‌బంగ్లా వద్ద గల దత్తాత్రేయ సరస్వతీ మందిరం(గుండం) వద్ద ఈనెల 14న శనివారం దత్తజయంతిని పురస్కరించుకొని క్షత్రీయ సమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు బచ్చేవాల్‌రెడ్డి ప్రకాష్, బారడ్ గంగామోహన్ తెలిపారు. పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిరంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దత్త జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



ఎడపల్లి(బోధన్): మండల కేంద్రంలో గురువారం ఎడపల్లి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నల్లపోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామస్తులు పోల మల్కారెడ్డి, ఆకుల శ్రీనివాస్, రజితాయాదవ్, న్యావనంది గోపాల్, జగ్గరి మోహన్, ఆత్మేల శ్రీనివాస్, బొబ్బిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రహరీ నిర్మాణానికి..

వేల్పూర్: మండలంలోని కుకునూర్ గ్రామంలో వేంకటేశ్వర ఆలయ ప్రహరీ నిర్మాణానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు గురువారం భూమిపూజ నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కొండ: మండల కేంద్రానికి చెందిన జావిద్ వాళ్ల అమ్మ మృతిచెందటంతో గురువారం బాధిత కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర కోపరేటివ్‌యూనియన్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్, పార్టీ నాయకులు ప్రవీణ్‌గౌడ్, ఇమ్రాన్, అరవింద్, సంజీవ్, తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిరావాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): ఈ నెల 14న హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో జరిగే దొడ్డి కొమురయ్య భవన ప్రారంభోత్సవానికి జిల్లాలోని కురమలు తరలిరావాలని కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవన్న ఒక ప్రకటనలో కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. కావునా జిల్లా వ్యాప్తంగా ఉన్న కురుమ సంఘ సభ్యులంతా హైదరాబాద్‌కు తరలిరావాలని కోరారు.

బీజేపీలో చేరిక



రుద్రూర్: కోటగిరి మండలం ఎత్తోండ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ గురువారం బీజేపీలో చేరారు. బాన్సువాడ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆయన బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణతార సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. గుడుగుట్ల శ్రీనివాస్, వర్ని, నసురుల్లాబాద్ శంకర్, సున్నం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మోర్తాడ్: భీమ్‌గల్ మండలం కూన్య తండాలో భూక్యా మోతీలాల్ ఇల్లు బుధవారం రాత్రి షార్ట్



సర్క్యూట్‌తో దగ్ధం కాగా, అతని కుటుంబానికి గురువారం బీఆర్ఎస్ నాయకులు నిత్యావసర సామగ్రితోపాటు ఆర్థిక సాయం అందించారు. నాయకులు దొన్కంటి నర్సయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌డీఎఫ్ పనులకు భూమిపూజ



మోర్తాడ్: ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్‌లో గౌడ సంఘం, యాదవ సంఘాలకు అదనపు గదుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను కేటాయించింది. ఈసందర్భంగా గురువారం స్థానిక నాయకులు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. నాయకులు దేవారెడ్డి, కోటగిరి రామాగౌడ్, ప్రసాద్, దిబ్బ శ్రీను, నూకల శ్రీనివాస్, బెజ్జారం శ్రీను, క్యాతం నవీన్, బెజ్జారం భాను, ఆవుల దేవన్న, గురువయ్య, ప్రశాంత్ యాదవ్, తుమ్మల ప్రభాకర్, సుదర్శన్, మగ్గిడి దేవదాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో తెరుచుకున్న దుకాణాలు

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో బల్దియా అధికారులు సీజ్ చేసిన దుకాణాలు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చొరవతో తెరుచుకున్నాయి. దుకాణాల లీజు గడువు ముగిసినా ఖాళీ చేయకపోవడంతో అధికారులు వాటిని ఇటీవల సీజ్ చేశారు. దీంతో దుకాణాల యజమానులు స్థానిక ఎమ్మెల్యేను కలిశారు. దుకాణాల్లోగల సామగ్రి పాడవుతుందని, తాము బకాయిలు చెల్లించి, దుకాణాలు తెరుచుకునేందుకు అనుమతి ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి దుకాణాలు తెరుచుకునేలా చొరవ చూపించారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

బాల్కొండ: మండలంలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పర్యటనను విజయంతం చేయాలని బాల్కొం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. మంత్రి శుక్రవారం ఎస్సారెస్పీని సందర్శిస్తారని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ నీటి నిల్వను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-2 –	పుష్ప-2(తెలుగు) - 10.15 2.20 6.25 10.30
స్క్రీన్-3 –	పుష్ప-2(తెలుగు) - 9.30 1.35 5.40 9.45
స్క్రీన్-4 –	పుష్ప-2(తెలుగు) -2.05 6.10

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15, 2.00,6.00,10.00
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-1.00,4.45,9.10
స్క్రీన్-3	పుష్ప-2-11.00,3.10,7.00,10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15 2.20 6.25,10.30
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-9.30,1.35, .5.40, 9.45
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10, 10.15
స్క్రీన్ -4	పుష్ప-2(తెలుగు)-9.45,1.50, 5.55, 10.20
లలితామహల్	కేసీఆర్(తెలుగు)
దేవి	పుష్ప-2(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,800	వెండి(కిలో)	95,200
22 క్యారెట్స్	72,705		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800